# వాస్తవ తెలంగాణ

RNI NO:TELTEL/2022/81794

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER








ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి : 11 | సంచిక : 366 | పేజీలు : 4 | వెల: రూ : 2 | ఆదివారం , 26- మే 2024


## స్క్రాప్ గోధాంలో చెలరేగిన బారీ మంటలు





గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలోని మైత్రి డ్రగ్స్ పరిశ్రమ ఎదురుగా ఏర్పాటు చేసిన స్క్రాప్ గోడౌన్ లో ఒక్కసారిగా భారీ శబ్దాలతో మంటలు చెలరేగాయి. గోడౌన్ లో కెమికల్ డ్రమ్ముల నిల్వలు కారణంగా దట్టమైన మంటలు ఎగిసిపడటంతో స్థానిక గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్వాహకులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## భారత వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్న నాసా



వాషింగ్టన్: భారతీయ వ్యోమగాములకు అమెరికాకు చెందిన నాసా శిక్షణ ఇవ్వనున్నది. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వ్యోమగాములను పంపే ఉద్దేశంతో ఆ శిక్షణ ఉండనున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెటి తెలిపారు. అమెరికా, ఇండియా మధ్య కమర్షియల్ స్పేస్ కాన్ఫరెన్స్ అన్న అంశంపై బెంగుళూరులో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా, భారత్ బిజినెస్ కౌన్సిల్ ఈ సమావేశాన్ని నిర్వహించింది. ఈ ఏడాది లేదా ఆ తర్వాత అయినా భారతీయ వ్యోమగాములకు నాసా అడ్వాన్స్‌డ్ శిక్షణ ఉంటుందని గార్సెటి తెలిపారు. త్వరలోనే సతీష్ ధావన్ సెంటర్ నుంచి నిసార్ శాటిలైట్‌ను ప్రయోగించనున్నట్లు ఆయన తెలిపారు. సహజవనరులు, పర్యావరణం, భూ ఉపరితలం, సహజ విపత్తులు, సముద్ర మట్టాలు, క్రయోస్ఫియర్‌ను పర్యవేక్షించే ఉద్దేశంతో నిసార్‌ను ప్రయోగించనున్నారు. నాసా, ఇస్రో సంయుక్తంగా నిసార్ శాటిలైట్‌ను పరీక్షించనున్నారు.

## దేశవ్యాప్తంగా ముగిసిన ఆరవదశ పోలింగ్.





లోక్‌సభ ఎన్నికల్లో ఆరో దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు 58 శాతం పోలింగ్ నమోదయినట్లు తెలిపారు ఎన్నికల అధికారులు. దేశవ్యాప్తంగా ఈ దశలో 58 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. దేశరాజధాని ఢిల్లీలో సాయంత్రం 5 గంటల వరకు 54 శాతం పోలింగ్ నమోదయ్యింది. 2019 ఎన్నికల్లో ఢిల్లీలో 60 శాతానికిపైగా పోలింగ్ నమోదు కాగా ఈసారి తగ్గే అవకాశం కన్పిస్తోంది. ఢిల్లీలో ఎండ తీవ్రత కారణంగా ఓటింగ్ శాతం తగ్గినట్టు అధికారులు చెబుతున్నారు. బెంగాల్‌లో మాత్రం ఈసారి కూడా పెద్ద ఎత్తున పోలింగ్ శాతం నమోదయ్యింది. సాయంత్రం 5 గంటల వరకు 78 శాతం పోలింగ్ నమోదయ్యిందని తెలిపారు ఎన్నికల అధికారులు. అయితే పోలింగ్ సందర్భంగా పలు చోట్లు టీఎంసీ, బీజేపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదంతోపాటు ఘర్షణ వాతావరణం చెలరేగింది. వీటిని పోలీసులు సర్ధుమణిగించే ప్రయత్నం చేశారు. ఎక్కడా హింసాత్మక ఘటనలు చోటు చేసుకోలేదు. అలాగే ఉత్తరప్రదేశ్‌లో సాయంత్రం 5 గంటల వరకు కేవలం 52 శాతం పోలింగ్ నమోదు కావడం ఈసీ అధికారులను నిరాశపర్చింది. ఇక ఈరోజు జరిగిన పోలింగ్తో మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 486 స్థానాల్లో ఎన్నికలు పూర్తవుతాయి. హర్యానా, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్‌లలో కూడా నేటితో పోలింగ్ పూర్త-వుతుంది. ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీహార్, బెంగాల్‌లో ఎనిమిది పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. అలాగే ఢిల్లీలో ఏడు, హర్యానాలో 10, జార%ండ్‌లో నాలుగు, ఉత్తరప్రదేశ్‌లో 14 స్థానాల్లో పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటకు ముగిసింది. జమ్మూ %-% కాశ్మీర్‌లోని చివరి పార్లమెంట్ స్థానంతోపాటు అనంత్‌నాగ్-రాజౌరిలో పోలింగ్‌ను మూడో దశ నుంచి ఆరో దశకు మార్చడంతో ఇక్కడ కూడా సజావుగా పోలింగ్ నడిచింది. ఇప్పటి వరకు 6 దశల పోలింగ్ కు సంబంధించి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు హెూరాహెూరీగా ప్రచారం నిర్వహించాయి. ఇక మొత్తం ఏడు దశల్లో దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మే 25న ఆరవ దశ పోలింగ్ పూర్తి అయింది. చివరి దశ పోలింగ్ కోసం రేపటి నుంచి అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలతో పాటు పలు రాష్ట్రాల ముఖ్య నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఏడవ దశ పోలింగ్ ప్రక్రియ జూన్ 1న జరగనుంది. మొత్తం దేశంలో 543 పార్లమెంట్ స్థానాలకు గానూ నేటికి 486 స్థానాల్లో పోలింగ్ పూ= ర్తింది. మిగిలిన 57 స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనుంది. ఏడోదశ పోలింగ్ అనంతరం జూన్ 4న ఫలితాలు విడుదల అవుతాయి.

## అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు



కూల్ న్యూస్ వచ్చేసింది అండోయ్. తెలంగాణలో శనివారం పలు జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. అదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉటుందని అన్నారు. లేటెస్ట్ వెదర్ రిపోర్ట్ ఇప్పుడు తెలుసుకుందాం...

## పొంచి ఉన్న వానగండం..



### వాయుగుండంగా బలపడ్డ అల్పపీడనం..

బంగాళాఖాతంలో వాయుగుండం బలపడింది. ఆంధ్రప్రదేశ్‌పై తుఫాన్ ప్రభావం ఉండదని వాతావరణ శాఖ వెల్లడించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా బలపడుతోంది. నేటికి వాయుగుండం తుఫాన్‌గా మారనుంది. ఈ తుఫాన్‌కి రెమాల్‌గా నామకరణం చేశారు. ఇవాళ సాయంత్రానికి తీవ్ర తుఫాన్‌గా మారనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదివారం మే 26వ తేదీన అర్ధరాత్రి బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీవ్ర తుపాన్‌గా తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తీరందాటే సమయంలో గంటకు 90నుంచి 110కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. అయితే ఈశాన్య రాష్ట్రాలకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణశాఖ. ఉత్తర ఒడిశా, బెంగాల్, మిజోరాం..త్రిపుర, మణిపూర్‌పై తుఫాన్ ఎఫెక్ట్ బాగా ఉంటుందని తెలిపింది ఐఎండీ. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. మధ్య బంగాళాఖాతంలో సముద్రం ఆటుపోట్లకు గురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దని సూచించారు. అన్ని పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు విశాఖ వాతావరణ శాఖ అధికారి డాక్టర్ సునంద తెలిపారు. తుఫాను ప్రభావం రాష్ట్రంపై ఉండదని, అత్యధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వివరించారు. తుపాను ప్రభావంతో రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. నైరుతి రుతుపవనాలు శ్రీలంక వరకు విస్తరించాయని వెల్లడించారు.

## మెడిసిన్ చదవాలనుకునే వారికి గుడ్ న్యూస్.




మెడిసిన్‌లో సీటు సాధించడం ఎంత కష్టమైన విషయమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పరీక్ష రాసేవారు లక్షల్లో ఉంటే అందుబాటులో ఉండే సీట్లు మాత్రం వేలల్లో ఉండడమే దీనికి కారణం. అయితే ప్రస్తుతం పరిస్థితుల్లో కాస్త మార్పు కనిపిస్తోంది. ప్రైవేట్‌తో పాటు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాట్లు పెరగడంతో తెలంగాణలో మెడిసిన్ సీట్లు పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా వచ్చే అకడమిక్ ఇయర్‌కు మరిన్ని ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే అకడమిక్ ఇయర్‌కు గాను వైద్య కళాశాలల్లో ప్రవేశాలు చేపట్టడానికి అనుగుణంగా తనిఖీల ప్రక్రియ సాగుతోంది. పాత మెడికల్ కాలేజీల్లో జాతీయ వైద్య కమిషన్ ఇప్పటికే తనిఖీలు పూర్తి చేయగా.. ఈ నెలాఖరులో కొత్త వైద్య కళాశాలల్లో నేరుగా తనిఖీలు పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకుంది. ఈ తనిఖీల అనంతరం 2024-25 విద్యా సంవత్సరంలో కొత్తగా వైద్య కళాశాలల్లో అడ్మిషన్లకు పూర్తిస్థాయి అనుమతులను ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలోనే జూన్ రెండోవారంలో ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతుందని వైద్య విద్య డైరెక్టరేట్ (డీఎంఈ) వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉంటే వైద్య విద్యనభ్యసించాలని ఆశపడుతున్న వారికి అధికారులు శుభవార్త తెలిపారు. కొత్త కాలేజీలతోపాటు ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో తెలంగాణ విద్యార్థులకు అదనంగా సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ములుగు, గద్వాల, నారాయణపేట, నర్సంపేట, మెదక్, భువనగిరి, కుత్బుల్లాపూర్, మహేశ్వరంలలో కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఎన్ఎంసీ ప్రాథమిక అనుమతిచ్చింది. వీటిల్లో తరగతుల ప్రారంభానికి వీలుగా పలుచోట్ల కొత్త భవనాల నిర్మాణం కొనసాగుతోంది. వీటికి అనుబంధ ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నారు. దీంతో వచ్చే విద్యా సంవత్సరం నాటికి సీట్లు పెరిగే అవకాశం ఉంది. కాగా తెలంగాణ వ్యాప్తంగా గత విద్యా సంవత్సరం వరకు 56 వైద్య కళాశాలలు ఉన్నాయి. వీటిలో 8,440 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. అయితే తాజాగా వీటికి ఎనిమిది ప్రభుత్వ, రెండు ప్రైవేటు వైద్య కళాశాలలకు పూర్తి స్థాయిలో అనుమతులు లభిస్తే మరో 500 సీట్లు అదనంగా రానున్నాయి. అంతేకాకుండా విభజన చట్టం ప్రకారం కన్వీర్ కోటా సీట్లు పూర్తిగా తెలంగాణ విద్యార్థులకు దక్కనున్నాయి. ఈ లెక్కన జాతీయ కోటా పోగా మిగిలిన సీట్లు తెలంగాణ విద్యార్థులకు లభించనున్నాయి. ఇప్పటి వరకు కన్వీనర్ కోటా సీట్లలో 15 శాతం సీట్లకు ఏపీ విద్యార్థులు పోటీ పడుతున్న విషయం తెలిసిందే.

# ప్రమాద భీమా చెక్కు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, మే 25 ( వాస్తవ తెలంగాణ ):మల్లాపూర్ డివిజన్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కిమిడి కుమార స్వామి( బిసి కురుమ సామాజిక వర్గం) కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది. అతనికి బి ఆర్ ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ వుండడంతో 2 లక్షల చెక్కు రావడం జరిగింది.ఈ చెక్కును శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా వుంటుందని తెలిపారు.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని, ఎవరికి ఎలాంటి కష్టం వచ్చిన తను ముందు వుంటానని ఆయన తెలిపారు.

# ఉప్పల్ సర్కిల్ సిపిఎం కార్యదర్శిగా జే. వెంకన్న ఎన్నిక



ఉప్పల్, మే 25 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ సర్కిల్ సిపిఎం కార్యదర్శిగా జే వెంకన్న ఎన్నికయ్యారు. శనివారం ఉప్పల్ సిపిఎం కార్యాలయంలో నందు సర్కిల్ కమిటీ సమావేశం లో ఎన్నుకోవడం జరిగిందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జి. నర్సింగ్ రావు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం కార్యదర్శి వర్గ సభ్యులు జే చంద్రశేఖర్ ఎం వినోద లు తెలియజేశారు. ఈ సమావేశంలో సర్కిల్ కమిటీ సభ్యులు ఏం అశోక్ రెడ్డి, ఎండి గౌస్, భీష్మాచారి, జై. లలిత, పద్మ, ఎం. కిరణ్, శేషు, వై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ సర్కిల్ సిపిఎం కార్యదర్శిగా ఎన్నికైన వెంకన్న మాట్లాడుతూ పార్టీ చేపట్టే పోరాటాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని, పార్టీ నియమ నిబంధన ప్రకారం పని చేస్తానని వెల్లడించారు. పార్టీ ప్రతిష్ట కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన వెల్లడించారు.

# ఉప్పల్ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన యజమానులకు సమాన పరిహారం ఇవ్వాలి





## -ఎంపీఆర్ ఆధ్వర్యంలో వేం నరేందర్ రెడ్డి ని కలిసిన భూ యజమానులు

ఉప్పల్, మే 25( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ మెయిన్ రోడ్ లో అభివృద్ధి, విస్తరణలో భాగంగా ఆస్తులు కోల్పోయిన భూ య-ంజమానులకు అందరికీ కూడా సమానపరిహారం ఇవ్వాలని పలువురు భూ యజమానులు కోరారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు భూ యజమానులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి సిపిఆర్ఐ నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా ఉప్పల్ లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టారన్నారు. రోడ్డు విస్తరణలో భూములు, భవనాలు కోల్పోయిన యజమానులకు జిహెచ్ఎంసి నే పరిహారాన్ని చెల్లించినట్టుగా గుర్తు చేశారు. కానీ పరిహార చెల్లింపులో జిహెచ్ఎంసి భిన్న వైఖరిని ప్రదర్శించిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జిహెచ్ఎంసి పరిహార చెల్లింపులో మూడు విధానాలను అవలంబించి నిజమైన భూ య-ంజమానులకు తీవ్రమైన నష్టాన్ని చేసిందన్నారు. పరిహారం చెల్లింపులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములను ఇచ్చినవారికి తక్కువ పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు.ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని భూ యజమానులు కోరారు. కార్యక్రమంలో కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ,పూజల ప్రభాకర్ ,తిక్క ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన








ఉప్పల్, మే 25 (వాస్తవ తెలంగాణ): ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం నృత్య ఆశ్రిత కూచిపూడి డాన్స్ అకాడమీ గురువర్యులు ఆశ్రిత కిశోరె శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, తక్కువేమి మనకు, జయదేవ అష్టపది, కృష్ణం కలయసఖి, నృసింహ కవచం, శివ లీలలు మొదలైన అంశాలను శాన్వి రెడ్డి , నిధి, హంసిక, అద్వితీ, శ్రీకరీ, సాహితి, సమ్రిద్ధి, ఈషా, సమన్వి, స్ఫూర్తి, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది: మందముల పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, మే 25( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ లక్ష్మీనగర్ సంబంధించిన ఎ.కృష్ణ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్ నాయకుడు ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాకారం లక్ష్మణ్ తెలియజేయడంతో. అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూ.1,65,000 లు మంజూరు చేయించి, శనివారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరము లాంటిదని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాల వారు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు తన వద్దకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి స్వ-యంగా తానే మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పేదలకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో ఎల్ఓసి తొందరగా అందే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి కుటుంబం వారు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కమాన్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత





చర్లపల్లి, మే 25 ( వాస్తవ తెలంగాణ ): చర్లపల్లి డివిజన్ పెద్ద చర్లపల్లి లో గ్రామస్థుల కోరిక మేరకు కమాన్ నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు.పారిశ్రామిక వాడ కావడంతో అనునిత్యం రద్దీతో స్కూల్ కి వెళ్లే విద్యార్థులు మరియు కార్మికులు నిత్యం జన సంచారం ఉండే ప్రాంతం పెద్ద చర్లపల్లి లో ప్రమాదాలుసంబంధించిన గ్రామస్తులందరూ కమాన్ కావాలని అడగడంతో వారి కోరిక మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి చేయూత అందించారు.అడిగిన వెంటనే కాదనకుండా కమాన్ ఏర్పాటుకు సహకరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వాముల బైక్ ర్యాలీ



## - జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్రావు



రామంతపూర్, మే 25( వాస్తవ తెలంగాణ ):పాండురంగ స్వామి టెంపుల్ చిన్న చెరువు రామంతపూర్ నుండి ఆంజనేయ స్వాముల బైక్ ర్యాలీ వివిధ దేవాలయాలను దర్శించడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ , రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు లు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారతీ-య జనతా పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా వెంకటరెడ్డి శ్రీ ఆంజనే-య సేవా ట్రస్టు సభ్యులు మంచాల వీర ప్రకాష్, రాగి వెంకటరెడ్డి, దంతూరి భాస్కర్, తీగల మహేష్ గౌడ్, రవీందర్ గౌడ్, ముత్యాల లక్ష్మణ్, ధరణి నరేష్, నేల మల్లేష్ గౌడ్, నరేష్ గౌడ్, మోర్ల సతీష్, శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ చారి, వెంకటేష్ చారి, ఆంజనేయులు చారి ఇతరులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద్ వితరణ కార్యక్రమం పాండురంగ స్వామి టెంపుల్ దగ్గర నిర్వహించడం జరిగింది.



# బోరంచ గ్రామంలో 4వ వారం హనుమాన్ చాలీసా కార్యక్రమం

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 25 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయ-ణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో శనివారం హనుమాన్ ఆలయంలో విశ్వ హిందు పరిషత్ బజరంగదళ్ ఆధ్వర్యంలో 4వ వారం కొనసాగుతున్న హనుమాన్ చాలీసా కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ యు-వత యువకులు జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నినాదంతో గ్రామ యువత యువకులు పాల్గొని విజయవంతం చేశారు.



# తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి



కాంగ్రెస్ సాంస్కృతిక సేన కళాకారుడు తాళ్లపల్లి మనోజ్ కుమార్.

కూసుమంచి: వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో విద్యావంతులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సాంస్కృతిక సేన కళాకారుడు కూసుమంచి మండల కాంగ్రెస్ సాంస్కృతిక కళా కారుల మండల అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ కుమార్ శనివారం నాడు కూసుమంచి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన విద్యావంతులను కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజలందరికీ తెలియజేసి ఒక జర్నలిస్టుగా ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుక నిలబడి తాను తెలంగాణ ప్రజలకు చైతన్యవంతం చేసే ఎన్నో సేవలు అందించిన తీన్మార్ మల్లన్న ప్రజా గొంతుకగా గుర్తించి కాంగ్రెస్ పార్టీ మండ లి కళాకారులు నాయకులు కార్యకర్తలు అదేవిధంగా పట్టభద్రులు అందరూ తీన్మార్ మల్లన్న గెలిపించాలని ఆయన కోరారు తీన్మార్ మల్లన్న గెలుపు కోసం మనోజ్ కుమార్ ఇప్పటికీ మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో తన కళారూపాల ద్వారా చింతపండు నవీన్ గొప్పతనాన్ని ప్రాధాన్యతను పట్టభద్రులకు స్వ తా గా కళారూపాల ద్వారా తెలియపరచినట్టు ఆయన తెలిపారు ఈనెల 27న జరిగే ఎన్నికల్లో పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తమ ఓటుని వినియోగించుకొని ప్రజాస్వామ్య మనుగడలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు

# స్క్రాప్ గోధాంలో చెలరేగిన బారీ మంటలు

గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలోని మైత్రి డ్రగ్స్ పరిశ్రమ ఎదురుగా ఏర్పాటు చేసిన స్క్రాప్ గోడౌన్ లో ఒక్కసారిగా భారీ శబ్దాలతో మంటలు చెలరేగాయి. గోడౌన్ లో కెమికల్ డ్రమ్ముల నిల్వలు కారణంగా దట్టమైన మంటలు ఎగిసిపడటంతో స్థానిక గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్వాహకులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను గెలిపించండి

ఖమ్మం వాస్తవ తెలంగాణ :పట్టభద్రుల ఎన్నికలలో తీన్మార్ మల్లన్నని గెలిపించండి. ఖమ్మం, నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు రుక్కీతండా గ్రామపంచాయతీ బండిపాడు. రుక్కీతండా రాయి గూడెంలో కొండాయిగూడెం. పండితపురం గ్రామంలోనల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తీన్మార్ మల్లన్నను మండలికి పంపిస్తే నిరుద్యోగ యువతీ, యు-వకులకు అండగా నిలబడి సమస్యను పరిష్కార దిశగా ఆలోచించగల దిటైన నాయకత్వం కలిగిన నాయకుడు మన మల్లన్న అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడిల పరిపాలనకు వ్యతిరేకంగా కెసిఆర్, కేటీఆర్ లను ముచ్చమటలు పట్టించి గడియ తలుపులు బద్దలు కొట్టే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఎక్కుపెట్టిన నాయకుడు మన తీన్మార్ మల్లన్న అని అలాంటి నాయకత్వం కలిగిన నాయకుడని చట్టసభలకు పంపించి మన గొంతుకను వినిపించుకుందాం అన్నారు. ఈ సమావేశంలో జాటోతు రామా. కొప్పుల వెంకటేశ్వర్లు. లాకావత రాములు. గుగులోతురవి .ఓరుగంటి సైదులు. ఉబ్బని రాములు. సిహెచ్ వీరబాబు.పరిమిశెట్టి సాంబయ్య. బానోతు దేవ్ సింగ్. ఓరుగంటే యుగంధర్ తదితరులు పాల్గొన్నారు





# తెలంగాణ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన

## -ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్ మే 25 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆర్మూర్ నియోజకవర్గ సమస్యలపై చర్చించి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన నిధులను మంజూరు చేయాలని అడగడం జరిగింది.దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది

# పోల్ డాటాను ఎవరూ మార్చలేరు: ఈసీ




న్యూఢిల్లీ: లోక్ సభ ఎన్నికల్లో భాగంగా తొలి ఐదు దశల్లో పోల్ అయిన ఓట్ల వివరాలను ఎన్నికల కమిషన్ (ఈసీ) శనివారం విడుదల చేసింది. పోలింగ్ ముగిసిన దశల్లో పోల్ అయిన ఓట్ల డాటాను ఎవరూ మార్చలేరని తెలిపింది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరిగిందని, అప్పటి నుంచి తాము విడుదల చేస్తున్న డాటా అత్యంత కచ్చితమైనదని, ఎటువంటి వ్యత్యాసాలు, లోపాలు లేనిదని వివరించింది.ఈ డాటాను ఎన్నికల చట్టాలకు అనుగుణంగా విడుదల చేస-్తున్నట్లు స్పష్టం చేసింది. పోల్ అయిన ఓట్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియ, భద్రపరచే తీరు, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ ఉండే ఏజెంట్ల వద్ద ఉండే ఫారం 17సీని ఉపయోగించడం వంటివాటి గురించి ఈసీ వివరించింది.ఫారం 17సీ ఉండటం వల్ల పోల్ అయిన ఓట్ల డాటాను ఎవరూ మార్చలేరని తెలిపింది. పోల్ అయిన ఓట్ల వివరాలను ఈసీ విడుదల చేయాలని కోరిన పిటిషనర్లకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించింది. నియోజకవర్గాలవారీగా మొత్తం ఓటర్లు, పోల్ అయిన ఓట్ల వివరాలు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు అందుబాటులో ఉన్నాయని చెప్పింది. యాప్‌లో ఈ డేటా ప్రజలకు అందుబాటులో ఉన్నాయంది. తనపై వస్తున్న ఆరోపణలను కొట్టిపారేస్తూ, ఎన్నికల ప్రక్రియను దెబ్బతీయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపింది.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కూసుమంచి వాస్తవ తెలంగాణ:కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కామ్రేడ్ కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. రాయల వెంకట్ నారాయణ గారి భవనం పిండిప్రోలు లో జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల విస్తృతస్థాయి జనరల్ బాడీ లో ముఖ్య వత్తగా పాల్గొని పై విధంగా అన్నారు. మాస్ లైన్ మండల నాయకుడు పుసులూరి గిరి అధ్యక్షతన జరిగిన ఈ జనరల్ బాడీ లో కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం, నలగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ తిరుమలయ-పాలెం మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అర్హత కలిగిన పేదలందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని. ఇండ్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు. ఇండ్ల స్థలాలు ఇవ్వాలని. ఇండ్ల స్థలాలు ఉ న్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు. కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలని. మహిళలకు 2500 రూపాయలు ఇస్తాన హామీ అమలు చేయాలని. చదువుకున్న నిరుద్యోగులకు నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరానికి 15000 రూపా-యల హామీని అమలు చేయాలని. తక్షణమే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కామ్రేడ్ తిమ్మిడి హనుమంతరావు. తిరుమలాయపాలెం మాస్ లైన్ మండల కార్యదర్శి కామ్రేడ్ సోమనపల్లి వెంకటేశ్వర్లు. మాస్ లైన్ పాలేరు డివిజన్ నాయకులు ఎడ్లపల్లి నవీన్. బానోతు శంకర్. గొడుగు విజయ్. మండల నాయకులు పిఓడబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని. మీగడ సత్యం. వెన్నబోయిన శ్రీనివాసరావు. నామ అప్పారావు. సుంచు వెంకన్న. రాయింఢ్ల చిరంజీవి. తుపాకుల నాగేశ్వరరావు. ఫసలాది వెంకన్న. పోలే పొంగు ఉప్పలయ్య. తదితరులు



# తాగునీటి సరఫరా చేసే సంపును సందర్శించిన మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్



**తాగునీటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ మే 25 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణంలో 15 వార్డులోనూ తాగునీటి ఇబ్బందులు లేకుండా నిత్యం మున్సిపల్ సిబ్బంది కృషి చేస్తున్నారని అదేవిధంగా పట్టణ వాసులకు తాగునీటి సమస్యలు రాకుండా కృషి చేయాలని మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాలు జారీ చేశారు.నారాయణఖేడ్ పట్టణంలోని పంచాగామ కమాన్ వద్ద నిర్మించిన తాగునీటి సంపును ఆయన సందర్శించారు పైప్ లైన్ సంపద ఇతరత్రా సమస్యలు ఉన్నాయా లేదా దానిపై మున్సిపల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఏదన్న సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువచ్చి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు ప్రతివాడులోనూ మిషన్ భగీరథ ద్వారా తాగినీటి సరఫరా చేస్తున్నామని అదేవిధంగా మిషన్ భగీరథ ద్వారా తాగినీటి సరఫరా లేని కాలనీలో మున్సిపల్ లో ఉన్న రెండు ట్రాక్టర్ల ద్వారా మరో ట్రాక్టర్ ఏర్పాటు చేసి మూడు ట్రాక్టర్ల ద్వారా తాగినీటిని ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు అన్ని వార్డుల్లోనూ తాగునీటి సమస్య ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు అదేవిధంగా మంగళ పేట్ లోని స్మశాన వాటిక వద్ద నిర్మించిన నర్సరీ లో పెంచుతున్న మొక్కలను సంరక్షణ కలిగించేందుకు మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ తగిన సూచనలు చేశారు నర్సరీ నీ సందర్శించి మొక్కలు సక్రమ పెంచుటకు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు రానున్న వర్షాకాలంలో మొక్కలు పెంచుటకు నర్సరీలో సిబ్బందికి సూచనలు అందించి మొక్కలు ఎండిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచనలు ఆదేశాలు ఇచ్చారు కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మున్సిపల్ సిబ్బంది సైతం పేర్కొన్నారు కమిషన్ తో పాటు శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు

# పలు గ్రామాల రైతులకు నకిలీ విత్తనాల పైసదస్సులు

కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఈరోజు కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలలో రైతులకు నకిలీ విత్తనాలు మరియు ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని పెరిక సింగారం, గోరీలపాడు తండ మరియు రాజుపేట బజార్ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా ఇంటింటికి తిరిగి విత్తనాలు అమ్మినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని సూచించారు. విత్తనాలను కచ్చితంగా లైసెన్స్ పొందిన డీలర్ వద్ద నుండి మాత్రమే తీసుకోవాలని, విత్తనాల బిల్లుపై రైతు పూర్తి పేరు, వారు కొనుగోలు చేసిన విత్తనం, కంపెనీ, వెరైటీ , లాట్ నెంబరు, గడువు తేదీ మొదలైన అంశాలను సరిచూసుకోవాలని తెలియజేశారు. ఈ బిల్లులను మరియు ఖాళీ విత్తన ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. రైతులు తొందరపడి ప్రత్తి గింజలను విత్తకూడదని , కనీస వర్షపాతం 60 మిల్లీమీటర్లు ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని సూచించారు.



అదేవిధంగా మట్టినమూన పరీక్ష యొక్క ప్రాముఖ్యత, జీవన ఎర-ువులు ఉపయోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వేసవి లోతు దుక్కులు మొదలగు అంశాలపై రైతులకు వివరించారు. కేశవాపురం, చింతల తండా, నరసింహుల గూడెం ,తురకగూడెం, లింగారం తండా, గట్టుసింగారం, గైగొల్లపల్లి, రాజుపేట, పోచారం, ముత్యాల గూడెం గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి వార్షికోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో మే 25 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల పరిధిలోని %డ%కేంద్రం లో విశ్వకర్మ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గుడి వార్షికోత్సవ, కళ్యాణోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ పాల్గొని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయాకమిటి సభ్యులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు వీరబ్రహ్మేంద్రస్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తధానతారం కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమం గ్రామపెద్దలు, దేవిధష్ పటేల్,సంజీవ్ పటేల్, %జ్ఞుఖఎం% చైర్మన్ శ్రీకాంత్, పండు, నారారి, శ్రీనివాస్, హనుమడ్లు, సంతోష్ పటేల్, సంగమేష్ పటేల్, మైపాల్ రెడ్డి, శివకుమార్,సాయి చరణ్, సాయి దిగ్వాల్, శివకుమార్, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యం -


# సంగారెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి కలెక్టర్ వల్లూరు క్రాంతి.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కేంద్రం రాజంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను శనివారం కలెక్టర్ వల్లూరి క్రాంతి పరిశీలించారు. ఈనెల చివరినాటికి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సమ్మతిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, 11 ఉపాధ్యాయులు లింభాజీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు భాష మైలారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను కలెక్టర్ శనివారం పరిస్థితి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశించారు.

# సంగారెడ్డి జిల్లా కంది మండలం కృత్తిమ ఇసుక దొంగ



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :జిల్లా కేంద్రమైన అతి దగ్గరలో ఉన్నటువంటి కంది మండలంలో కృత్రిమ ఇసుక దందా జోరుగా సాగుతుంది. నక్క వాగు ప్రాంతంలో ఉన్న బ్యాతోల్, ఆరుట్ల, నిద్దనూర్, చిదురుప్పలో యధావిధిగా కృతిమ ఇసుక తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా అసైన్డ్ భూముల్లోని మట్టిని కడిగి నాసిరకం ఇసుకను తయారు చేస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ఇసుక దళారులు రెవెన్యూ, ఇరిగేషన్, ప్రజా ప్రతినిధుల అండతో వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఇలాంటి అప్పుడు ఉన్నతాధికారులు ఏమి చేస్తున్నారో ఎవరికి అర్థం కావడం లేదు. సంగారెడ్డి పట్టణానికి కూతవీడు దూరంలో ఉన్న విలేజ్లను అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఇసుక దందాలను ఇలాగే సప్లై అయితే కఠిన భవనాలు తొందరగా కూలిపోతాయని పరిశోధకులు చెప్తున్నారు. పరిశోధకుల మాట విని ఇసుకను వేసుకునే వారు కూడా అలాంటి విసుగును వేసుకోవద్దని ప్రజలు వాపోతున్నారు.

# నిత్యం కార్మికుల పక్షాన ఉంటూ అన్యాయం జరిగిన కార్మికులకు న్యాయం చేస్తున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని "శ్రీ అంజని మ్యాన్ పవర్ లేబర్ కాంట్రాక్టర్ డెవలప్మెంట్ ఇండస్ట్రియల్" గ్లాస్ కంపెనీ లో గత కొంతకాలంగా కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు కంపెనీ యొక్క యజమాన్యం నిర్లక్ష్యంతో కాంటాక్ట్ కి కార్మికుల ప్రతి నెల వెతనం రాకుండా య-ాజమాన్యం నిర్లక్ష్యం చేసింది.. అయినా కాంటాక్ట్ రావాల్సిన బిల్లు ఇవ్వకుండా అక్కడ చేస్తున్న కార్మికులు చాలా ఇబ్బంది పడ్డారు.. ఆ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు మార్చ్, ఏప్రిల్, మే,మూడు నెలల వేతనం రావాల్సి ఉండగా కాంటాక్ట్ కి బిల్లు ఇవ్వకుండా కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయడంతో కాంటాక్ట్ కార్మికులు మీరు ప్రతి నెల మాకు రావాల్సిన వేతనం ఇవ్వకుండా ఆపారని చెప్పి కంపెనీ నుంచి డ్యూటీ మానేయడం జరిగింది... ఆ తర్వాత మూడు నెలల వేత్తనం రావాల్సిన పదిమంది కార్మికులు మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తోటి కార్మికులతో తెలుసుకొని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లారు ఆ కార్మికులకు జరిగిన అన్యాయం చెప్పారు... వెంటనే స్పందించిన రవి సింగ్ హుటా హుటిన కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్టుకు రావలసిన మూడు నెలల బిల్లును మరియు కార్మికులవాల్సిన మూడు నెలల వేత్తనం ఇప్పించడం జరిగింది... మొత్తం కలిపి 2 లక్షల 12 వేల రూపాయలు కార్మికులకు ఇప్పించారు.. కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, సుదర్శన్, జగన్, ప్రేమ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# పోలీస్ స్టేషన్లకు కొత్త సిమ్ కార్డులు ఎస్పీ రూపేష్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలోని 29 పోలీస్ స్టేషన్లకు ల్యాండ్ లైన్ స్థానంలో కొత్త సిమ్ కార్డులను అందిస్తున్నట్లు ఎస్పీ రూపేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిమ్ కార్డులను అందించినట్లు చెప్పారు. ఈదురు గాలులు, వర్షాలు పడినప్పుడు ప్రజలు పోలీస్ స్టేషన్కు ఫోన్ చేస్తే కలవకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని దానిని మదిలో ఉంచుకొని దానిని మదిలో ఉంచుకొని పోలీస్ స్టేషన్లో కొత్త విధానం సిమ్ కార్డులను అందుబాటులో ఈ యొక్క సిమ్ కార్డులు 24 గంటలు ఈ ఫోన్లో పోలీసులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా సిమ్ కార్డ్ నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు.

# మధ్యప్రదేశ్ సీఎం నీ కలిసిన: రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ శనివారం రోజున హైదరాబాద్ లోని కాకతీయ హోటల్ లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నీ మర్యాదపూర్వకంగా కలిసి వారికీ పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించరు అనంతరం వారితో పలు అంశాలపై చర్చించి మాట్లాడరు అని నత్తి మల్లేష్ తెలిపారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ, రవాణా, తేమశాతం లాంటి పనులను పరిశీలించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. తేమశాతం పరిశీలన, ట్యాప్ ఎంట్రీ, రవాణా లాంటి సిబ్బంది పనితీరు పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం వేసిన వడ్లను వెంటనే తరలించాలని డబ్బులు రైతుల ఖాతాలో జమ అయ్యేవిధంగా చూడాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిసి ప్రవీణ, సీఏ మహేశ్వరి, కమిటీ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు

# రైసీపై అటాక్ జరగలేదు.. కూలగానే హెలికాప్టర్‌లో మంటలు



టెహ్రాన్: ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆ హెలికాప్టర్‌పై అటాక్ ఏమీ జరగలేదని ఆ దేశ మీడియా ప్రకటించింది. హెలికాప్టర్ కూలిన వెంటనే దాంట్లో మంటలు వ్యాపించినట్లు మిలిటరీ విచారణాధికారులు పేర్కొన్నారు. సైనిక దళాలకు చెందిన జనరల్ స్టాఫ్ దీనిపై ప్రకటన రిలీజ్ చేశారు. అజర్‌బైజాన్ బోర్డర్ సమీపంలో ఆదివారం జరిగిన ప్రమాదంలో అధ్యక్షుడు రైసీతో పాటు మొత్తం ఆరు మంది మరణించారు. దాంట్లో విదేశాంగ మంత్రి కూడా ఉన్నారు. హెలికాప్టర్ కూలడాని ముందు కంట్రోల్ టవర్, హెలికాప్టర్ సిబ్బంది మధ్య జరిగిన సంభాషణల్లో ఎటువంటి అనుమానం వ్యక్తం కాలేదని మిలిటరీ జనరల్ పేర్కొన్నారు

# సన్‌రైజర్స్‌కు వీళ్లు.. కోల్‌కతాకు వాళ్లు..




ఐపీఎల్ పదిహేడో సీజన్ ఫైనల్ ఫైట్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. నెలన్నర రోజులుగా అభిమానులను అలరిస్తున్న ఈ మోగా టోర్నీలో విజేత ఎవరో మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మూడో ఫైనల్ కాగా.. కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఇది నాలుగోది. సంచలనాలకు నెలవైన టీ20ల్లో ట్రోఫీని ముద్దాడేది ఎవరో ఊహించడం కష్టమే. అయితే.. లీగ్ దశలో, క్వాలిఫయర్ 1లో హైదరాబాద్‌ను ఓడించిన కోల్‌కతా మరోసారి అదే ఫలితాన్ని పునరావృతం చేయాలని అనుకుంటోంది. నాకౌట్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షోతో రాజస్థాన్‌ను ఇంటికి పంపిన హైదరాబాద్.. టైటిల్ పోరులో కోల్‌కతాకు షాకివ్వాలనే పట్టుదలతో ఉంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028